నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644


## నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

తనువుగాయపడగ తర్వాత మానును
మనసు గాయ మైన మరచిపోరు
తూట కన్నజూడ మాటయే బాధించు
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

-----------------------


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 169 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 15-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00





# దేశాభివృద్ధిలో ఇంజినీర్లది కీలకపాత్ర

- రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమవంతు పాత్ర పోషించాలి
- ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన- సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తమ మేధోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజినీర్లదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషి స్తున్న ఇంజినీర్లందరికీ ముఖ్యమంత్రి ఇంజినీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఆర్థికా భివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినమైన సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం

-మిగతా 2 లో



## సుప్రీంకోర్టులో పెండింగ్‌కేసులు
# 88 వేలకు పైనే..

- 34 మంది జడ్జిలతో పూర్తి స్థాయిలో పని చేస్తున్నా గరిష్టస్థాయికి
- మరోవైపు కొత్త కేసుల వరద

**న్యూఢిల్లీ**
సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య 88,417 వేలకు పైగా చేరుకుంది. కోర్టు చరిత్రలో ఇది గరిష్టస్థాయి. ఒకవైపు సుప్రీంకోర్టు పూర్తి సామర్థ్యమైన 34 మంది జడ్జీలతో పని చేస్తున్నా పెండింగ్ కేసులు ఈ విధంగా పేరుకుపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) సమాచారం ప్రకారం సుప్రీంకోర్టులో ఆగస్టు చివరి నాటికి 69,553 సివిల్ కేసులు, 18,864 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు కొత్త కేసులు దాఖలు చేయడం కూడా కొనసాగుతోంది. ఆగస్టు సమాచారం ప్రకారం ఈ నెలలో తీర్పు ఇచ్చిన కేసుల కంటే కొత్తగా వచ్చిన కేసుల సంఖ్య అధికంగా ఉంది. ఆగస్టులో 5,667 కేసులను పరిష్కరిం చగా, కొత్తగా 7,080 కేసులు విచారణ

-మిగతా 2 లో


# బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..

## వ్యూహం మారింది.. గేరు మార్చింది..

### కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి
### పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తెచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ వేదికగా కొట్లాడడం.. సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేయడం ద్వారా ప్లాన్-A, ప్లాన్-Bని అమలు చేసింది. ఇప్పుడు.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా అన్నట్లు.. ప్లాన్- C తో.. ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే తాడోపేడో తేల్చుకునేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే.. ముందుగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల గడ్డ నుంచి గర్జన స్టార్ట్ చేసింది. గద్వాల గర్జన సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం

-మిగతా 2 లో




# వలసలపై హోరెత్తిన లండన్



- ఒకే రోజు వ్యతిరేక, అనుకూల నిరసనలు
- పోరాడకపోతే చనిపోతారని వలస వ్యతిరేక ర్యాలీకి ఎలాన్ మస్క్ మద్దతు

2 లో



## రూ.లక్షల కోట్ల టెండర్లకు
# డబ్బులెక్కడివి?

- విద్యార్థులు, ఉద్యోగులకిచ్చేందుకు లేవా?
- విద్యారంగ సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం
- మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్ సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఉద్యోగులకు డీఏ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేందుకు డబ్బులేవంటున్న రేవంత్ సర్కార్‌కు రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ సర్కారు నిర్లక్ష్యంతో డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాంసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడి, 13 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంటే విద్యాశాఖ మంత్రిగా సీఎం ఎక్కడ ఉన్నారని

-మిగతా 2 లో

## దేశ వ్యతిరేక శక్తులకు
# కాంగ్రెస్ రక్షణ




### నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు

- పాక్ అబద్ధాలు కాంగ్రెస్ ఎజెండాలుగా మారుతున్నాయి
- రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం
- దరంగ్ జిల్లాలో బహిరంగ సభలో మోడీ కాంగ్రెస్‌పై కీలకవ్యాఖ్యలు

**దరంగ్ సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ రక్షణ కల్పిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని ఆదివారం దరంగ్ జిల్లాలో బహిరంగ సభలో కాంగ్రెస్‌పై కీలకవ్యాఖ్యలు చేశారు. '1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఉప్పు చల్లుతోంది' అని మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్

-మిగతా 2 లో



## నేపాల్ ప్రధానిగా
# సుశీలా కర్కి బాధ్యతలు


- అవినీతిని అంతం చేస్తానని హామీ
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని 'అమరవీరులు'గా ప్రకటన, పరిహారం
- గాయపడిన వారికి ఉచిత వైద్యం

**ఖాట్మాండు**
: నేపాల్ తాత్కాలిక ప్రధాన మంత్రిగా సుశీలా కర్కి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రి కర్కి శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసింది. ఆదివారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన కర్కి భద్రతా దళం, ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. మేలో నేపాల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. నిరసనకారుల డిమాండ్‌కు అనుగుణంగా అవినీతిని అంతం చేస్తానని హామీ ఇచ్చారు. జెన్ జెడ్ తరం ఆలోచనలకు అనుగుణంగా మనమంతా పనిచేయాలని కర్కి అధికారులకు తెలిపారు. 'నిరసనకారుల బృందం డిమాండ్ చేస్తున్నది అవినీతి అంతం, సుపరిపాలన, ఆర్థిక సమానత్వం. మీరు, నేను వీటిని నెరవేర్చడానికి దృఢ నిశ్చయంతో ఉండాలని తెలిపారు.

-మిగతా 2 లో


## హైదరాబాద్‌ను
# వణికించిన వాన

- జలమయమైన రహదారులు.. ట్రాఫిక్‌తో ప్రజల ఇక్కట్లు
- అఫ్జల్‌సాగర్ డ్రెయిన్‌లో కొట్టుకుపోయిన మామాఅల్లుళ్లు
- గచ్చిబౌలి పీఎస్ పరిధిలో గోడకూలి ఇద్దరు మృతి !
- రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు వానలు
- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక



**హైదరాబాద్‌సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్ మహానగరంలో ఆదివారం రాత్రి గంటల వ్యవధిలోనే పలుచోట్ల భారీ వర్షం దంచికొట్టింది. డ్రెయినేజీలు పొంగిపొర్లాయి. ఈ క్రమంలోనే హబీబ్‌పూర్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ డ్రెయినేజీలో మామా అల్లుళ్లు కొట్టుకుపోయారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో గోడకూలి ఇద్దరు చనిపోయినట్టు తెలుస్తోంది. దాన్ని నిర్ధారించాల్సి ఉంది. హైదరాబాద్ నగరంలోని పలు కాలనీల్లోని ఇండ్లలోకి పెద్ద ఎత్తున

-మిగతా 2 లో



## నామేధస్సువిలువ
# రూ.200 కోట్లు

### స్వలాభం కోసం తెలివితేటలు వాడటం లేదు : గడ్కరీ

**న్యూఢిల్లీ,**
ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకంపై వస్తున్న ఆరోపణల్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కొట్టిపారేశారు. శనివారం నాగపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తన తెలివితేటలు, ఆలోచనలు అభివృద్ధి కోసమే తప్ప, స్వలాభం కోసం కాదని స్పష్టం చేశారు. 'నా మెదడు రూ.200కోట్ల విలువైనది.నిజాయితీగా ఎలా సంపాదించాలో తెలుసు' అని అన్నారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాలపై వస్తున్న విమర్శలను ఆయన కొట్టిపారేశారు. సోషల్‌మీడియాలో తనపై జరుగుతున్న ప్రచారమంతా 'రాజకీయ ప్రేరేపితం' అని అన్నారు. ఇథనాల్ కలపటం వెనుక స్వీయ ప్రయోజనాలు, స్వార్థముందన్న ఆరోపణలపై గడ్కరీ పై విధంగా స్పందించారు.

# 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?..



2 లో

- పహల్గామ్ ఉగ్ర దాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా?
- మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?
- భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం

# 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం

### బరువు తక్కువున్న పిల్లలు 31.8 శాతం

- ఐదేండ్ల లోపు పిల్లల్లో 70 శాతం మేర రక్తహీనత బాధితులే
- ఈ ఏడాది 65 శాతానికి తగ్గించేలా సర్కారు లక్ష్యం
- పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు
- చిన్నారులు, మహిళల్లో పోషకాహార చైతన్య కార్యక్రమాలు
- ఇంటింటికీ సందేశం చేరవేయడమే సర్కారు లక్ష్యం
- విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు లేఖ రాసిన మంత్రి సీతక్క

2 లో



# దేశాభివృద్ధిలో ఇంజినీర్లది కీలకపాత్ర

(మొదటి తరువాయి)

సీఎం గుర్తుచేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారని తెలిపారు. అత్యుత్తమ సాంకేతికతతో వివిధ రంగాల్లో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాద్ నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు, ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమవంతు పాత్ర పోషించాలని సీఎం పిలుపునిచ్చారు.

## సుప్రీంకోర్టులో పెండింగ్‌కేసులు 88 వేలకు పైనే..

(మొదటి తరువాయి)

ప్రారంభమయింది. పెండింగ్ కేసులను తగ్గించడానికి వేసవి సెలవుల్లో కూడా అదనపు ధర్మాసనాలతో పని చేసినా పెండింగ్ కేసులు పెరిగాయి. ఈ ఏడాది మే 23 నుంచి జులై వరకు ఉన్న వేసవి సెలవులను 'పాక్షిక పని దినాలు'గా పేరు మార్చి మొత్తంగా 21 ధర్మాసనాలు కేసులను విచారించాయి. ఈ ఏడాదిలో ఆగస్టు వరకూ 52,630 కొత్త కేసులు దాఖల య్యాయి. అలాగే 46,309 కేసులను పరిష్కరించారు. అలాగే ఈ ఏడాదిలో సుప్రీంకోర్టు ఇద్దరు ప్రధాన న్యాయమూర్తులను చూసింది. నవంబర్‌లో మరొక ప్రధాన న్యాయమూర్తి (జస్టిస్ సూర్యకాంత్) నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. గతేడాది ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ బిఆర్ గవారు పెండింగ్ కేసులను తగ్గించడానికి ఎంతగానో కృషిచేసినా.. పెండింగ్ కేసులు 82 వేలకు పైగా చేరుకు న్నాయి. కరోనా లాక్‌డౌన్ నుంచి పెండింగ్ కేసుల సమస్య తీవ్రంగా మారింది. దీంతో జస్టిస్ చంద్రచూడ్ సుప్రీం కోర్టుల జడ్జీల ఖాళీలను భర్తీ చేయడానికి ఎంతగానో కృషి చేశారు. అలాగే, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ గవై కూడా తమ కొలీజియంల ద్వారా కేంద్రానికి సుప్రీంకోర్టు జడ్జీల పేర్లను వేగంగా సిఫార్సులు చేసేవారు. అయినా పెండింగ్ కేసులు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. అలాగే, గత ప్రధాన న్యాయమూర్తులు, కొలీజియంలు కూడా 'భారీ పనిభారం', 'అధిక ఒత్తిడి' అంశాలను లేవనెత్తాయి. పనిభారం ఎంతగా ఉందంటే ఒక్క ఖాళీని కూడా కోర్టు భరించలేని స్థితికి చేరుకుందని తెలిపాయి. దీంతోనే సుప్రీంకోర్టు కొలిజియం సిఫారసు లను వేగంగా ఆమోదించాల్సిన స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉంది.

## వలసలపై హోరెత్తిన లండన్

ఒకే రోజు వ్యతిరేక, అనుకూల నిరసనలు

పోరాడకపోతే చనిపోతారని వలస వ్యతిరేక ర్యాలీకి ఎలాన్ మస్క్ మద్దతు




**లండన్:** బ్రిటన్‌లోని వలసదారులకు వ్యతిరేకంగా, అనుకూలంగా శనివారం లండన్‌లో జరిగిన రెండు ర్యాలీలు ఉద్రిక్తంగా మారాయి. 'వలస వ్యతిరేక ర్యాలీ'లో లక్ష మందికిపైగా పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. ప్రధాని కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. 'బ్రిటన్ ఇప్పుడు అక్రమ వలసలతో నిండిపోయింది. హింసను కోరుకోకపోయినా..విధ్వంసం మీ వరకు వస్తుంది.ఇప్పుడు మీ వద్ద ఉన్నవి రెండే మార్గాలు. తిరిగి పోరాడండి. లేదంటే చనిపోతారు' అని మస్క్ అన్నారు. మరోవైపు వలసదారులకు మద్దతుగా 'స్టాండ్ అప్ టు రేసిజమ్' పేరుతో మరొక గ్రూప్ నిరసనలు చేపట్టింది. ఈ రెండు నిరసనలు అదుపు తప్పడంతో హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనల్లో 26 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రదర్శన చివరి దశలో కొంతమంది అదుపు తప్పారు.

## రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడివి?



(మొదటి తరువాయి)

ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీకి రూ.ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్లు, మల్లన్నసాగర్ నుంచి మూసిలో గోదావరి నీళ్లు పోసేందుకు రూ.7,000 కోట్లు, జీహెచ్ఎంసీలో హై లెవెల్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు రూ.7 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం రూ.5 వేల కోట్లు, హెచ్ఎండిఏలో రూ.10 వేల కోట్లు, ఆర్ అండ్ బిలో రూ.16 వేల కోట్లు, గురుకులాలను గాలికి వదిలి రూ.25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ రూ.4,400 కోట్లు, మూసీ సుందరీకిరణకు రూ.లక్ష యాభై వేల కోట్లు మొత్తం రూ.2.5 లక్షల కోట్ల టెండర్లను కమిషన్లు దండుకునేందుకు రేవంత్ రెడ్డి పిలుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 9 ఏళ్లలో కరోనా, ఆర్థిక మాంద్యం సమయంలోనూ రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసిందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సగానికి సగం జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి యాజమాన్యాలదైతే, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూడైస్ రిపోర్ట్ ప్రకారం ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 47 వేల మంది పిల్లలు తగ్గారని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని ఇచ్చిన హామీని సర్కారు విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా బలహీనవర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయిం బర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..

(మొదటి తరువాయి)

కురిపించారు. పార్టీ మార్పుపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ సెటైర్లు వేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు కేటీఆర్. అయితే.. ఈ లోపే 10మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ఎవరి సత్తా ఏంటో తేల్చుకునేందుకు సిద్ధమా అని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.ఇక.. 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్న కేటీఆర్ కామెంట్స్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌కు సవాల్ విసిరే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మొత్తంగా.. తెలంగాణలోని ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో బీఆర్ఎస్ అసెంబ్లీలో, సుప్రీంకోర్టులో పోరాటం చేస్తూనే.. ఇప్పుడు ప్లాన్-C వ్యూహాన్ని స్టార్ట్ చేయడం మరింత ఆసక్తి రేపుతోంది. అయితే.. ఫిరాయింపుల విషయంలో ఫ్లాష్ బ్యాక్కు వెళ్లాలంటూ కౌంటర్ ఎటాక్కు దిగిన కాంగ్రెస్.. బీఆర్ఎస్ ప్లాన్- C వ్యూహంపై ఎలా ముందుకు వెళ్తుంది అన్నది వేచి చూడాలి. అయితే ఈ సభలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఇది రాజకీయాల్లో కొత్త వ్యూహానికి తెర తీసిందని విశ్లేషకులు అంటున్నారు.గతంలో కూడా ఇలాంటివి చూశాం, కానీ ఇవి ఇంత దూకుడుగా ఎప్పుడూ లేవు. గతంలో ఎన్నో పార్టీలు ఇతర పార్టీల నాయకులను చేర్చుకున్నాయి. కానీ అవి అసెంబ్లీలో అంత దూకుడుగా వ్యవహరించలేదు, కోర్టుల్లో అంత పోరాటం చేయలేదు. ఇప్పుడు బీఆర్ఎస్ కొత్త మార్గాన్ని ఎంచుకుని, ప్రజల ముందు ఆ సమస్యను ఉంచుతోంది. ఇది ప్రజల స్పందనను ప్రభావితం చేయవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ చేసిన ఈ కొత్త వ్యూహం కాంగ్రెస్‌కి ఒక పరీక్షగా మారింది. కాంగ్రెస్ నాయకులు ఈ వ్యూహాన్ని ఎలా ఎదుర్కొంటారన్నది చూడాలి. వారు కూడా అదే స్థాయిలో ప్రతిదాడికి దిగుతారా, లేక వేరే మార్గం అనుసరిస్తారా? ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ కూడా ఫ్లాష్ బ్యాక్కు వెళ్తూ ప్రతిదాడికి దిగడం ఆసక్తికరంగా మారింది. ఇది రాజకీయాల్లో ఒక కొత్త పర్వం ప్రారంభమైనట్లుగా కనిపిస్తోంది.మొత్తంగా, ఈ మొత్తం వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారింది. బీఆర్ఎస్ ప్లాన్-%జ% వ్యూహం ఎంతవరకు ఫలిస్తుంది, కాంగ్రెస్ దానిని ఎలా ఎదుర్కొంటుంది అనేది భవిష్యత్తులో మనం చూడబోయే కీలక అంశం. ఈ రాజకీయ వ్యూహం తెలంగాణ రాజకీయాలను కొత్త దిశకు తీసుకెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇది రాజకీయాల్లో ఎంతో కాలం కొనసాగుతుందని కూడా వారు చెప్పారు.

# హైదరాబాద్‌ను వణికించిన వాన

(మొదటి తరువాయి)

నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గంటల వ్యవధిలో అతి భారీ వర్షం పడటంతో నగర రోడ్లన్నీ జలమయమై పోయాయి. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించి పోయింది. రాష్ట్రవ్యాప్తంగా 362 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైతే అందులో 130కిపైగా ప్రాంతాలు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయి. దీంతో నగరంలోని రహదారులు జలమయ మైపోయాయి. ట్రాఫిక్‌తో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టి అన్నారం లో అత్యధికంగా 12.75 సెంటీమీటర్ల అతి భారీ వర్షం కురిసింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాలోని ముషీరాబాద్‌లో 12.10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జంజారాహిల్స్, జూబ్లీహి ల్స్, అమీర్‌పేట్, ఎస్సార్ నగర్, పంజాగుట్ట, మాదాపూర్, తార్నాక, లక్డికాపూల్, మల్కాజిగిరి, కాప్రా, మారేడుపల్లి, సరూర్‌నగర్, ముషీరాబాద్, హిమాయత్ నగర్, కాచిగూడ, ఉప్పల్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, సైనిక్‌పురి, కూకట్‌పల్లి, గాజుల రామారం, అల్వాల్, దిల్‌సుఖ్‌నగర్ సహా తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. దాంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లు, కాలనీల్లోకి నీరు రావడంతో జనం ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల సెల్లార్లు నీటితో నిండిపో యాయి. ప్రధాన రహదారులపై మోకాళ్ల నుంచి నడుంలోతు వరకు నీరు చేరడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షం కారణంగా కొన్ని ప్రాంతాల్లో జనం ఇండ్లకే పరిమిత మయ్యారు. ప్రధాన రహదారులు మొదలుకొని అంతర్గత రహదారులు చెరువులను తలపించాయి. పలు ప్రాంతాల్లో వాహనాలు నీటిలో మునిగాయి. ఫ్లై ఓవర్లపైన కూడా మోకాళ్లలోతు నీరు నిలిచింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12 కమాండ్ కంట్రోల్ వద్ద రోడ్డుపైన భారీ ఎత్తున నీళ్లు నిలిచాయి. దాంతో అక్కడ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిలిచిన వర్షపు నీటిని హైడ్రా అధికారులు, సిబ్బంది డైవర్ట్ చేశారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యవేక్షిం చారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షం కారణంగా గోడ కూలి ఇద్దరు మృతిచెందారని సమాచారం. డీఆర్ఎఫ్ మాన్సున్ టీమ్స్ రంగంలో కి దిగాయి. వర్షపునీరు చేరిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. తెలంగాణలో వచ్చే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ నాగరత్న తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయని పేర్కొన్నారు.

## 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం

- బరువు తక్కువున్న పిల్లలు 31.8 శాతం
- ఐదేండ్ల లోపు పిల్లల్లో 70 శాతం మేర రక్తహీనత బాధితులే
- ఈ ఏడాది 65 శాతానికి తగ్గించేలా సర్కారు లక్ష్యం
- పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు
- చిన్నారులు, మహిళల్లో పోషకాహార చైతన్య కార్యక్రమాలు
- ఇంటింటికీ సందేశం చేరవేయడమే సర్కారు లక్ష్యం

విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు లేఖ రాసిన మంత్రి సీతక్క



**హైదరాబాద్**

తెలంగాణలో ఐదేండ్లలోపు బరువు తక్కువ ఉన్న పిల్లలు 31.8 శాతం మంది ఉన్నారు. ఐదేండ్ల లోపు పిల్లల్లో 70 శాతం వరకు రక్తహీనత బాధపడుతున్నారు. అదే 15 ఏండ్ల నుంచి 19 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న యువతుల్లో 64.7 శాతం మంది రక్తహీనత బారినపడ్డారు. 15 ఏండ్ల నుంచి 49 ఏండ్ల లోపు మహిళల్లో ఈ శాతాన్ని చూసుకుంటే 57.6 శాతం మంది ఇబ్బంది పడుతున్నారు. వీటన్నింటికీ సమతుల్య, పోషక ఆహారం తీసుకోకపోవడమే కారణమని స్పష్టమవుతున్నది. ఆర్థికలేమితో ఇబ్బంది పడుతున్న కుటుంబాలు చాలామేరకు పోషకాహారానికి దూరంగానే ఉంటున్నాయి. రాష్ట్రంలో ములుగు, కొత్తగూడెం, మెదక్, మహబూబాబాద్, వికారాబాద్, ఆసిఫాబాద్, నారాయణపేట జిల్లాల్లో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందట్లేదని ప్రభుత్వ సర్వేల్లో తేలింది. కొంతలో కొంత మేరకు నష్టనివారణ చర్యలు చేపట్టేందుకు మిలెట్స్‌తో తయారు చేసిన చిక్కీలను అందించాలని రాష్ట్ర సర్కారు ఇటీవల నిర్ణయం తీసుకున్నది. అయితే, అవి ఆసిఫాబాద్, కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల్లో మాత్రమే కిషోర బాలికలకు అందుతున్నాయి. వారికి సరైన రీతిలో పోషకా హారాన్ని అందించే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో విజయవంతం కాలేకపోతు న్నాయి. నిత్యం చైతన్య కార్యక్రమాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు రావట్లేదంటే అవి మొక్కుబడిగా జరుగుతున్నట్టే లెక్క. సమతుల్య ఆహారం అందించడంలోనూ, చైతన్యం కల్పించడం లోనూ పాలకులకు, ప్రజలకు మధ్య ఎక్కడో గ్యాప్ వస్తున్నదని స్పష్టమవుతున్నది. 2025-26లో ఐదేండ్ల లోపు రక్తహీనతతో బాధపడుతున్న పిల్లల శాతాన్ని 70 నుంచి 65 శాతానికి తగ్గించాలని రాష్ట్ర సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది.

# దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ రక్షణ

(మొదటి తరువాయి)

సమయంలోనూ ఆ విషయం బయటపడింద న్నారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిచ్చిందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ ఎజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్నారు. ఈ కార్యక్రమానికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోరులో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎం పాఠశాలను ప్రారంభించారు.

## నేపాల్ ప్రధానిగా సుశీలా కర్కి బాధ్యతలు

(మొదటి తరువాయి)

ఆదివారం సింఘా దర్బార్‌లోని ప్రభుత్వ సముదాయంలో సమావేశాలు ప్రారంభమయ్యే ముందు నిరసనల్లో మరణించిన వారికి కర్కి ఒక నిమిషం మౌనం పాటించారు. కాగా, రెండు రోజుల నిరసనల్లో 72 మంది మరణించారని, 191 మంది గాయపడ్డారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏకనారాయణ్ ఆర్యల్ ఆదివారం తెలిపారు. అలాగే నిరసనల్లో మరణించిన వారిని ప్రభుత్వం అమరవీరులుగా గుర్తించిందని ఆర్యల్ ప్రకటించారు. వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికీ 10 లక్షల నేపాలీ రూపాయిల పరిహారం అందచేస్తామని తెలిపారు. అలాగే, గాయపడిన వారికి ఉచిత వైద్య సహాయం అందించాలని ఆసుపత్రులను ప్రభుత్వం ఆదేశించిందని, ఇప్పటికే ఉచిత చికిత్స ప్రారంభమయిందని తెలిపారు.

**కర్కి నియామకాన్ని స్వాగతించిన అమెరికా**

నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా సుశీలా కర్కి నియామకాన్ని అమెరికా స్వాగతించింది. అశాంతి నుంచి స్థిరత్వం వైపు అడుగుగా దీన్ని వర్ణించింది. ఈ మేరకు నేపాల్‌లోని అమెరికా రాయబారి డిన్ ఆర్ థాంప్సన్ ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. సంక్షోభ సమయంలో ప్రజాస్వామ పద్ధతిలో పరిష్కారానికి నిబద్ధత చూపినందుకు అధ్యక్షులు రామచంద్ర పౌడెల్, యువనాయకులను ప్రశంసించారు. అలాగే, ఈ ప్రక్రియలో నేపాలీ సైన్యం, చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పాత్రను కూడా ఆయన గుర్తించారు. తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి అమెరికా ప్రభుత్వం ఎదురుచూస్తుందని తెలిపారు. నేపాల్ నష్టాలపై అమెరికా విచారం వ్యక్తం చేస్తుందని, అయితే ఈ రాజకీయ పరిష్కారం శాంతియుతంగా నేపాల్ ముందుకు సాగడానికి ఒక అవకాశాన్ని అందిస్తుందని అమెరికా రాయబారి తెలిపారు.

## 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?..

పహల్గామ్ ఉగ్ర దాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా?

మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?

భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం



**హైదరాబాద్:** ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా? అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటానికి భారత్ జట్టును అనుమతించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా? అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 'అస్సాం ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, మిగతా వారందరికీ (బీజేపీ నేతలకు) నా ప్రశ్న ఏమంటే, పహల్గామ్‌లో 26 మంది పౌరులను మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?' అని నిలదీశారు.కాగా, పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ మ్యాచ్ ద్వారా సంపాదించిన డబ్బు విలువైనదా? అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. 'ప్రధానమంత్రిని మేం అడుగుతున్నాం. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని, ఉగ్రవాదం, చర్చలు కలిసి జరుగవని మీరు చెప్పారు. ఒక క్రికెట్ మ్యాచ్ నుంచి బీసీసీఐకి ఎంత డబ్బు వస్తుంది. రూ. 2000 కోట్లా, రూ. 3000 కోట్లా? మన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ డబ్బు విలువ ఎక్కువా?' అని నిలదీశారు. 26 మంది బాధిత కుటుంబాల వెంట తాము నిన్న ఉన్నామని, రేపు కూడా ఉంటామని అన్నారు.

## 2025 సెప్టెంబర్ 15, సోమవారం




మాసం - పక్షం
భాద్రపద మాసం, కృష్ణ పక్షం
తిథి
నవమి: సెప్టెంబర్ 15 ఉదయం 3:06
సెప్టెంబర్ 16 ఉదయం 1:31
దశమి: సెప్టెంబర్ 16 ఉదయం 1:31
సెప్టెంబర్ 17 రాతి 12:22
క్షత్రం
మృగశిర : సెప్టెంబర్ 14 ఉదయం 8:41
సెప్టెంబర్ 15 ఉదయం 7:31
ఆర్ద్ర : సెప్టెంబర్ 15 ఉదయం 7:31
సెప్టెంబర్ 16 ఉదయం 6:46
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:31 - 5:19
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 -12:35
అమృత కాలం: రాత్రి 9:05 - 10:37
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:38 - 9:09
యమగండం: 10:40 AM - 12:11 PM
వర్జ్యం: సాయంత్రం 3:39 PM - 5:12 PM
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:35
- 1:23 PM , సాయంత్రం 3:00 3:49PM

# జర్నలిస్టుల ఆరోగ్యానికి ఉచిత సేవలు


**-సుంకిరెడ్డి ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతం**



**కల్వకుర్తి, సెప్టెంబర్14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, TASK-C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాలకు చెందిన 130 మందికి పైగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సాధారణ పరీక్షలతో పాటు, CBP, Creatinine, Bilirubin, Cholesterol, HbA1c వంటి డయాగ్నొస్టిక్ టెస్టులు నిర్వహించి, ప్రముఖ వైద్యుల సలహాలు, సూచనలు అందించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తి నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కల్వకుర్తి, ఆమనగల్ హెల్త్ క్యాంప్‌ల ద్వారా మొత్తం 240 మందికి పైగా జర్నలిస్టులకు సేవలు అందించామని తెలిపారు.జర్నలిస్టులు ఈ సేవలను ప్రశంసిస్తూ, తమ ఆరోగ్యం పట్ల చూపిన శ్రద్ధకు సుంకిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, రఘు, యాదయ్య, రమేష్ నాయక్, కొండల్ యాదవ్, శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ల శివ, మహేష్, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆవరణంలో మద్యం సీసాలు

**-యువకుల ఆగ్రహం**
**-ఆర్కపల్లిలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై శివలింగం స్పందన**




**మాడుగుల, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించి ఖాళీ సీసాలను పడేయడం గ్రామస్థుల ఆగ్రహానికి దారితీసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న యువకులు అడ్వకేట్ ఏర్పుల శివలింగం ఆధ్వర్యంలో స్పందించారు. చిన్నారులు చదువుకునే పాఠశాల పరిసరాల్లో ఇలాంటి అకృత్యాలు చేయడం చట్టరీత్యా నేరమని, విద్యను దూరం చేసే పరిస్థితులు తలెత్తవచ్చని ఆయన హెచ్చరించారు.పాఠశాల గోడలపై "మద్యం సేవించడం చట్టరీత్యా నేరం" అనే సందేశాన్ని రాసి, ప్రజల్లో చైతన్యం కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందిపడే పరిస్థితులు తలెత్తకుండా పాఠశాల ఆవరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు యాచారం శంకర్ గౌడ్, ఏర్పుల బిక్కు పాల్గొన్నారు.

# నానో యూరియా ప్లస్ పై రైతుల్లో ఆసక్తి



**ఎలిగేడు, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల పరిధిలో నానో యూరియా ప్లస్ పై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఆదివారం శివపల్లి, దూళికట్ట గ్రామాల్లో 340 బస్తాల చొప్పున యూరియా, 250 నానో యూరియా ప్లస్ బాటిల్స్ పంపిణీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సరఫరా జరిగిందని ఆయన పేర్కొన్నారు.నానో యూరియా ప్లస్ పై అవగాహన కల్పించడంతో రైతులు స్వచ్ఛందంగా వినియోగానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. దీని వలన సుడిదోమ, అగ్గి తెగులు వంటి సమస్యలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవోలు విక్రమ్, రవీందర్ రెడ్డి, ఏఈవోలు గణేష్, సురేష్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్చంపేటలో తెలంగాణ అమరవీరుల స్మారక సభ

**-ఉద్యమకారుల సమ్మేళనం, ప్రజా సంఘాలకు ఆహ్వానం**



**అచ్చంపేట, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 బుధవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో అమరవీరుల తొలిమలిదశ స్మారక సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ గ్రంథాలయ చైర్మన్ గంగాపూర్ రాజేందర్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, పొలిటికల్ జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్, రాష్ట్ర విద్యార్థి జేఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ యాదవ్ పాల్గొననున్నారు.అమరవీరుల స్తూపం వద్ద జరగనున్న ఈ సభలో ప్రజా సంఘాలు, ఉద్యోగ -విద్యార్థి సంఘాలు, కవులు, కళాకారులు, రచయితలు, పాత్రికేయులు పాల్గొనాలని టీ- జేఏసీ అచ్చంపేట శాఖ ఆహ్వానం తెలిపింది.

# సేవా పక్షం కార్యక్రమాలపై బీజేపీ నేతల సమీక్ష

**కరీంనగర్ ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం**



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ నగరంలోని బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి, కార్యక్రమ కన్వీనర్ కడార్ల విమల్ కుమార్, కో కన్వీనర్ బొడ్ల శ్రవణ్, శ్రీమంతుల అక్షయ్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే సేవా పక్షం కార్యక్రమాలపై ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం నుంచి అక్టోబర్ 2 మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతుల వరకు జరిగే సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.జోన్‌కు చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ పర్యవేక్షించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

**రైతుల సమస్యలపై చొరవ, అదనపు కేంద్రాల ఏర్పాటు**



**పాలకుర్తి, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి గ్రామాల్లో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు. రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 120 నానో యూరియా బాటిల్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఇప్పటి వరకు మండలంలో 1120 మెట్రిక్ టన్నుల (24,800 బ్యాగులు) యూరియా పంపిణీ జరిగినట్లు వెల్లడించారు. ప్రస్తుతం నాలుగు కేంద్రాల ద్వారా సరఫరా కొనసాగుతుండగా, రద్దీ దృష్టిలో అదనంగా రెండు రైతు వేదికల వద్ద పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు 1-2 కేంద్రాల ద్వారా నిరంతరాయంగా పంపిణీ జరుగుతోందని, ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. యూరియా సరఫరాపై రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవా పక్షం కార్యక్రమాలకు మంచాలలో శుభారంభం

**మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్పం**



**మంచాల, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా పక్షం-2025 కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా గోగిరెడ్డి లచ్చిరెడ్డి పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, మొక్కల నాటింపు, చిత్రలేఖన పోటీలు, దివ్యాంగులకు సన్మానం, ఉపకార వేతనాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మారగొని శ్రీశైలం, పాండాల జంగయ్య, చీవిరాల పాండు, మండల ప్రధాన కార్యదర్శి కారింగ్ రాజు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, మండల నాయకులు యాట. రమేష్, గంట నర్సింహ్మా రెడ్డి, ఆలూరి శేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, నిట్టు పాండు, ఐలయ్య సురేష్, వినోద్, పూర్ణచంద్, రవీందర్, జగదీష్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిలాదున్ నబీ ర్యాలీలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 గాజులరామారం డివిజన్ రోడమేస్త్రి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ ప్రాంతాల్లో మిలాదున్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, దయ, ఐక్యత వంటి విలువలను ప్రజలు స్మరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రవక్త సేవలను సమాజానికి గుర్తుచేసేలా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర -సోదరీమణులకు మిలాదున్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ అబ్దుల్ సలీం, మహమ్మద్ ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ గౌస్ ఖాద్రి, మహమ్మద్ యునుస్ ఖాన్, ఎస్ కె నాయబ్రసూల్, షబ్బీర్, హాజీ అలీ కమిటీ మహమ్మద్ రషీద్ సహబ్ తదితర ముస్లిం నాయకులు, సోదరులు పాల్గొన్నారు.

# షిరిడీలో ఎలిగేడు భక్తుల ఆధ్యాత్మిక

**-సేవా కార్యక్రమాలు**
**-నిరుపేదలకు నిత్యవసరాలు, యాచకులకు దుప్పట్ల పంపిణీ**



**ఎలిగేడు, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం షిరిడీలో గత నాలుగు రోజులుగా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సాయి భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శిరిడి సాయిబాబా భజన మండలి గౌరవ అధ్యక్షుడు నలుమాచు చంద్రశేఖర్ రాణి ఆధ్వర్యంలో భజనలతో పాటు నిరుపేదలకు నిత్యవసర సరుకులు, యాచకులకు దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా సెప్టెంబర్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సాయినాధుని ఆశీస్సులతో మరింత సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశెట్టి లక్ష్మణ్ కుమార్, కట్కూరు చంద్రశేఖర్, జవ్వాజి వెంకన్న, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా బస్తాల విషయంలో ఆందోళన వద్దు

**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సోమవారం రోజున మంథని మండలంలోని గ్రామాల్లో అందుబాటులో ఉన్న డీసీఎంఎస్,ఎఆర్ఎస్ కెల ద్వారా 2250 బస్తాలు యూరియా పంపిణీకి సిద్ధంగా ఉన్నదని,యూరియా బస్తాల విషయంలో రైతులు ఎవరు ఆందోళన పడకూడదని వ్యవసాయ శాఖ అధికారిని అంజని మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు..

## సేవా పక్షం కార్యక్రమాలకు మహేశ్వరం బీజేపీ పిలుపు


మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని సేవా సంకల్పం



**మహేశ్వరం, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని దుబ్బచర్ల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమాలపై మండల స్థాయి కార్యశాల నిర్వహించారు. మండల అధ్యక్షుడు యాదేశ్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ విమోచనకు ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చరిత్రను ప్రతి తరానికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని 75 మంది యువత రక్తదానం చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, సేవా పక్షం జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్, మండల కన్వీనర్ సిద్దోజు మాధవ చారి, కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా నాయకులు ఆర్. దేశ్యనాయక్, మంత్రి ముత్యం, కాసాని వెంకటేష్ గౌడ్, మండల బీజేపీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ హామీల అమలుకు డిమాండ్

మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి ఎమ్మార్పీఎస్ పిలుపు



**మహేశ్వరం, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని సుబాన్‌పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల ఇన్‌చార్జి బక్కని రవి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ ఎన్నికల హామీల ప్రకారం వికలాంగులకు ?6000, ఇతర ఆసరా పెన్షన్లకు 4000, తీవ్ర వైకల్యం గల వారికి ?15000 పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసిన తేదీ నుంచే బకాయిలతో సహా చెల్లింపులు జరగాలని, లేకపోతే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కల్ కుమార్, ఎర్ర వెంకటయ్య, మస్తాన్, సిద్దాపురం కమలమ్మ, వర్కల సుమతి, ఎర్ర సరోజ, సుభద్ర, ఎర్ర రజిని, ఎర్ర నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీకి కొత్త ఊపందించిన ఇబ్రాం శేఖర్

తెలంగాణలో కాన్షీరామ్ సిద్ధాంతాలకు మద్దతు,
అణగారిన వర్గాల పునరుజ్జీవనానికి సంకల్పం



**బాలాపూర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్రాం శేఖర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గతంలో కార్పొరేటర్‌గా, డిప్యూటీ మేయర్‌గా సేవలందించిన ఆయన, బీఎస్పీ పునరుత్తేజానికి నూతన దిశగా ముందడుగు వేశారు.ఈ సందర్భంగా ఆయన నివాసంలో శాలువా కప్పి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణలో మాన్యశ్రీ కాన్షీరామ్ రాజకీయ నినాదాన్ని బలపరిచి, అణగారిన కులాల అభ్యున్నతికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ, బీఎస్పీ నాయకుడు ఎర్పుల అర్జున్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన స్మశాన వాటిక యువకులు

**మందమర్రి, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మందమర్రి యాపల్ పాత పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఆదివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. చత్తీస్గఢ్ నుండి వలస వచ్చిన కూలీ శుక్లాల్ యాదవ్ 31 కరెంట్ ప్రమాదంలో మృతి చెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తరలించడానికి కుటుంబం ఆర్థిక సమస్యలతో ఉండగా,హిందూ స్మశాన వాటిక కేకే ఓసి కమిటీ సభ్యులు మరియు స్థానిక యువకులు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటారు.వారు కలసి 70,000 విరాళాలను సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ

-సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి
-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ





**వరంగల్,సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏ పార్టీ అయినా రాజకీయ స్వలాభం కోసం పని చేస్తుందని, కానీ భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ సేవ, సుపరిపాలన, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.ఆదివారం జాతీయ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవాపక్షం-2025 కాశీబుగ్గ మండల కార్యశాలకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం వెంకట రమణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోనూ బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరం, పేదలకు అండగా ఉంటూ, దివ్యంగులను సన్మానించుకుని వారికీ వీలైనంత సహాయ సహకారాలు అందిచటం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి సేవాపక్షం విజయవంతం చేయాలని కోరారు. నరేంద్ర మోదీ అధికారంలోకి రాగానే త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, రామ జన్మదిన భూమి అయోధ్య, పాకిస్తాన్ మీద జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ ,ఇటీవల జరిపిన ఆపరేషన్ సింధుర్ ఇలాంటి సహసమైనా నిర్ణయాలు మన ప్రధాని మోదీ తీసుకున్నారు.ఎన్నో దశాబ్దాలపాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎప్పుడు వారి సొంత రాజకీయ లాభం కోసం చూసిందే తప్ప, ఏ రోజు ప్రజల ఆకాంక్ష మేరకు పని చెయ్యలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ , కో కన్వీనర్ శ్రీ కర్నె రవీందర్ , సంగీత్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి , సీనియర్ బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్ , ఎస్సి మోర్చా అధ్యక్షులు మార్టిన్ లుతార్ , సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్ , ఉపాధ్యక్షులు రఘున్న రెడ్డి,మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## హిందీ భావోద్వేగాల భాష

బండి సంజయ్

గుజరాత్ హిందీ దివస్ సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రసంగం



**అహ్మదాబాద్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో హిందీ దివస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, “హిందీ కేవలం భాష కాదు, కోట్లాది భారతీయుల భావోద్వేగాలకు ప్రతిరూపం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు . భాష అనేది నాగరికతకు, సంస్కృతికి ఆత్మ అని పేర్కొన్న బండి సంజయ్, మాతృభాషల ప్రాధాన్యం, వాటి ద్వారా జ్ఞానం ప్రజలకు చేరువ కావడం, విద్యా రంగంలో స్థానిక భాషల ప్రాధాన్యతపై విశేషంగా మాట్లాడారు. “హిందీతో పాటు అన్ని భారతీయ భాషలకు సమాన గౌరవం, అవకాశాలు లభిస్తేనే భారత ఏకత్వం బలపడుతుంది” అని అన్నారు. రాజభాషా విభాగం చేపట్టిన డిజిటల్ నిఘంటువు, అనువాద సాధన, కంఠస్థ వంటి పరికరాలు హిందీతో పాటు ఇతర భాషలను పరిపాలన, సాంకేతికత, విద్య రంగాల్లో మరింత బలంగా నిలబెట్టాయని వివరించారు. “తెలంగాణ నుంచి వచ్చిన నేను కూడా హిందీని సులభంగా ఉపయోగిస్తున్నాను” అని పేర్కొన్నారు.

## గ్రామీణాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర
-బీటీ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలకు 1044 లక్షల శంకుస్థాపనలు
-తేనెటీగల పెంపకం ద్వారా మహిళలకు ఉపాధి



**శాయంపేట, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల, కాట్రపల్లి గ్రామాల్లో 1044 లక్షలతో బీటీ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. కొప్పుల-పరకాల చలివాగు బ్రిడ్జికి 574 లక్షలు, కొప్పుల -పరకాల పట్టణం రోడ్డుకు 213 లక్షలు, కాట్రపల్లి-రాజుపల్లి రోడ్డుకు 257 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పట్టణాలకు మాత్రమే కాక, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలన్నారు. ఇక భూపాలపల్లి మంజూరునగర్‌లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకం శిక్షణ, బాక్సుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గడ్డిగానిపల్లి దత్తత గ్రామంలో 100 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి తేనెటీగల బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం, జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తేనెటీగల పెంపకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ 24 లక్షలు సీఎస్ఆర్ నిధుల ద్వారా కేటాయించింది. అదేవిధంగా, నిరుద్యోగ యువతకు 36 రకాల ఉచిత కోర్సుల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

## స్కేటింగ్ తో ఏకాగ్రత పెరుగుతుంది: కెఎల్ఆర్

-చిన్నారులకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యం
-రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం



**తుక్కుగూడ,సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ క్యాంపు ఆఫీస్ ఆవరణలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 - అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## బీసీల హక్కుల కోసం చైతన్య సభ




**కరీంనగర్, సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీల హక్కుల సాధన కోసం గ్రామ గ్రామాన చైతన్యాన్ని నింపుతున్నామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బీసీ రాజ్యాధికార సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ, “గత 75 ఏళ్లుగా బీసీలు అనేకంగా నష్టపోతున్నారు. ఇకనైనా మేల్కొని, ఆత్మనేత భావాన్ని వదిలి చైతన్యంతో పోరాడాలి. బీసీల బావాజాలాన్ని గడపగడపకు తీసుకెళ్లేందుకు పుస్తకాలు, ఆర్టికల్స్ ద్వారా చైతన్యం నింపుతున్నాం” అని తెలిపారు. గతంలో హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్లో జరిగిన సమావేశంలో కులగణన డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు .ఈ సభలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, బీసీ నాయకులు సబ్బని వెంకట్, ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ చొప్పదండి తదితరులు పాల్గొన్నారు. సభకు జిల్లావ్యాప్తంగా 1000 మంది బీసీ మేధావులు హాజరయ్యారు.

# సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలుగా శ్రీమతి కె.లత ...

**అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : తెలంగాణ ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మినిస్ట్రీయల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలుగా సూర్యాపేట డీఎస్సీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ మరియు ఏఎస్డబ్ల్యువో (ఎఫ్ఎసి) శ్రీమతి కె.లత నియమితులయ్యారు. హైదరాబాద్ కొత్తపేటలోని బిజేఆర్ భవన్ లో తెలంగాణ ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల అధికారులుగా టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షులు కే.శ్రీకాంత్, అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్టు నాగిరెడ్డి లు లతను అధ్యక్షరాలుగా ప్రకటించారు. ఇలా ఉండగా ఈ ఎన్నికలలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అసోసియేషన్ సభ్యులు కోశాధికారినీ ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పదవులకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ లతను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం లత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్సీ అభివృద్ధి శాఖ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు అసోసియేషన్ సభ్యులకు, కార్యవర్గానికి, సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కు లత ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బి జె ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ తో పాటు రాష్ట్ర కార్యవర్గం లతను శాలువా కప్పి ఘనంగా అభినందించారు.

# హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల కు టిఆర్ టిఎఫ్ నూతన కార్యవర్గం...




**హనుమకొండ, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్ టిఎఫ్) సర్వసభ్య సమావేశం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుబేదారి యందు జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ స్టేట్ చీఫ్ పాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన పరిణామాలపై పలువురు వక్తలు ప్రసంగించడం జరిగింది. తదనంతరం హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల నూతన శాఖలను ఎన్నుకోవడం జరిగినది.ఈ రెండు జిల్లాలకు ఎన్నికల అధికారికగా ఏపీ మరియు తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ దాక్షపు విష్ణుమూర్తి వ్యవహరించగా, పరిశీలకులుగా, పెండెం మధుసూదన్, అజ్మీరా రాజు నాయక్, మేడిశెట్టి శ్రీనివాస్ వ్యవహరించారు. ఇదిలా ఉండగా టిఆర్ టిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గా బాసిరి రాజి బాపు రావు, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ శ్రీనివాస్ నాయక్ నియమితులు కాగా, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వద్దే కిషన్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా హనుమకొండ ఉపాధ్యక్షులుగా గుండు సదానందం, బంగారు స్వామి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా భక్తిని రాజేష్ శ్రీపతి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా కార్యదర్శిగా ల్యాద లింగమూర్తి, కలకోట ప్రభాకర్, బుర్ర మొగిలి ఎం.శివశంకర్ ఎన్నికయ్యారు. మొదటగా సభాధ్యక్షులు లక్కిరెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో టిఆర్టిఎఫ్ నకు తిరిగి ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. టిఆర్టిఎఫ్ కు ఆన్ డ్యూటీ అదేవిధంగ తీవ్రంగా కృషి చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాజు నాయక్, మాడిశెట్టి శ్రీనివాస్, తాళ్లపల్లి రాజు గౌడ్, శ్రీనివాస్ నాయక్, సదానందం, బత్తిని రాజేష్, శివరాం, ప్రభాకర్, లింగమూర్తి, సర్వర్ నాయక్, మొగిలి సారంగం మురళి, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణను ప్రముఖ వెడ్డింగ్ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ లో మంత్రి మంత్రి జూపల్లి ...**





**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెళ్లి వేడుకలు జరిపించేందుకు ప్రపంచంలో ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను చూపించడం ధ్యేయంగాప్రభుత్వం పని చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని అక్షయ కన్వెన్షన్ లో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాల్గవ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ లో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అందులో తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని వెడ్డింగ్ డెస్టినేషన్గా చూస్తోందని, అలాంటి సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్ నిలపాలన్నదే మా సంకల్పమని పేర్కొన్నారు వివిధ థీమ్స్, బడ్జెట్లకు అనుగుణంగా పెళ్లిళ్లను జరిపేందుకు అద్భుతమైన వేదికగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. పురాతన కోటలు, రాజమహాళ్లు, దట్టమైన అడవులు, నదులు సరస్సులు, కొండలు, ఆధునిక విలాసవంతమైన హెూటళ్లు హ తెలంగాణలోని ఈ సంపద ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్గా మార్చగల ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని, వెడ్డింగ్ ప్లానర్లు తెలంగాణను కేవలం ఒక రాష్ట్రంగా కాకుండా, ఒక జీవించే సంస్కృతిగా కొత్త దృష్టితో చూసి, దీనిని భారతదేశంలోనే కాక, అంతర్జాతీయంగా పరిచయం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. పెళ్లి అనేది కేవలం రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా, రెండు కుటుంబాలు, రెండు సంస్కృతుల మిళితమని, అపూర్వమైన తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాల్లో పెళ్లి వేడుకలు పూర్తి చేసుకోవాలని, మధుర స్మృతులను పదిలపరచుకోవాలని కాబోయే వధూవరులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాల గురించి వివరాలను ప్రచారంలోకి తీసుకువచ్చి వివాహ వేడుకలను ఎందుకు తెలంగాణలో చేసుకోవాలో తెలిపేలా ప్రణాళికలు రూపొదింస్తామని చెప్పారు రాష్ట్రంలోని అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్లను పరిశ్రమకు ప్రత్యక్షంగా పరిచయం చేసేందుకు ప్రత్యేక పర్యటనలు ఫామ్ ఏర్పాటు చేస్తామని, లైసెన్సులు, అనుమతులు, లాజిస్టిక్స్ , వివాహాల నిర్వహణకు అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేస్తామని, ప్రైవేట్ – పబ్లిక్ భాగస్వామ్యంతో ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కొత్త విధానాలు సిద్ధం చేస్తున్నామని, మీరు ఆలోచించండి, మేము అమలు చేస్తాం అనే నినాదంతో పర్యాటక శాఖ ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. మీరు దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ వెడ్డింగ్ ఈవెంట్గా నిరూపించుకున్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ వెడ్డింగ్ ఈవెంట్గా ఎదిగే సమయం వచ్చిందని, తదుపరి ఎడిషన్కు సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ పేరును ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ గా మార్చి, రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్, గోవా వంటి భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఒకే వేదికపై పరిచయం చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్. జయేష్ రంజన్, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శివసేనా రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాకిడి చరణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.జన్మదిన వేడుకల్లో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ లోక్ అదాలత్‌లో 3130 కేసుల పరిష్కారం

**సైబర్ నేర బాధితులకు 25.79 లక్షల రికవరీ**




**కరీంనగర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. మొత్తం 3130 కేసులు పరిష్కారమయ్యాయని కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ తెలిపారు. ఇందులో పెండింగ్‌లో ఉన్న 568 కేసులు, 210 ఈ–పెట్టీ కేసులు, 2149 డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్ట ఉల్లంఘన కేసులు పరిష్కరించారు.సైబర్ నేరాలకు సంబంధించిన 103 కేసుల ద్వారా బాధితుల ఖాతాల్లో నిలిపివేసిన 25,79,883ను కోర్టుల సమక్షంలో తిరిగి అందజేశారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించిన న్యాయమూర్తులు, ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్రజలకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# డిగ్రీలో చేరేందుకు చివరి అవకాశం

**నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రకటన**



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సెప్టెంబర్ 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు అడ్మిషన్ పొందని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువచ్చి నేరుగా కళాశాలను సంప్రదించాలని సూచించారు.ఈ రెండు రోజులు మాత్రమే స్పాట్ అడ్మిషన్ అందుబాటులో ఉంటుందని, ఇది చివరి అవకాశం కాబట్టి ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాన్ లోకల్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 9010396939, 9492172455 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి,సెప్టెంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న IPC కేసులు 171,డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలుఉల్లంఘించిన కేసులు 514, పెట్టి కేసులు 2007 సైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగిందని,సంబంధిత బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా ఇలాంటి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్పై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

## గౌడ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోండ్ర వెంకన్న గౌడ్

గీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తానని సంకల్పం




**రామగిరి, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోండ్ర వెంకన్న గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. కమాన్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సా గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల సిద్దిరాములు గౌడ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం రాష్ట్ర, జాతీయ నాయకులతో కలిసి నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటి చెట్లు ఎక్కి మరణించిన కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేసియా, గాయపడిన వారికి 5 లక్షలు, ప్రతి గీత కార్మికునికి ద్విచక్ర వాహనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తనపై నమ్మకంతో మూడవసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అమరవేణి నర్సా గౌడ్, రాగుల సిద్దిరాములు గౌడ్, రాష్ట్ర -జిల్లా నాయకులకు వెంకన్న గౌడ్ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా పంపిణీలో తొందరపడొద్దు: ఎస్పీ సూచన

రైతుల భద్రతే ముఖ్యమని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అవసరమైన యూరియా ఎరువుల సంచులు అందుబాటులో ఉన్న స్టాక్ మేరకు అన్ని మండలాలకు సరఫరా జరుగుతోందని జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికి అవసరమైన యూరియా బస్తాలు అందుతాయని భరోసా ఇచ్చారు. రైతులు రెండు చక్రాల వాహనాలపై యూరియా సంచులు తీసుకువెళ్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా నెమ్మదిగా, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. "మీ ప్రాణం అమూల్యం" అంటూ రైతుల సహకారం కోరారు. వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియా వినియోగించాలని, కృత్రిమ కొరత సృష్టించొద్దని హెచ్చరించారు.

## ఘనంగా మిలాదున్ నబి వేడుకలు



**ఆమనగల్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మిలాదున్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆమనగల్ పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు మాసూమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై వెంకటేష్, మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకుడు పాపిశెట్టి రాము పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై నినాదాలతో ర్యాలీ కొనసాగింది. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాదున్ నబి వేడుకలను జరుపుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌస్ మయినుద్దీన్, జబ్బార్, సయ్యద్ ఖలీల్, రజాక్, జలాల్, అఫ్జల్, ఎంఏ పాషా, నయుం, అజహర్, వహీద్, ఫరూక్, అబూ, అమీర్ పాషా, అబ్బాస్, అలీమ్, కలీం, హఫీజ్ నూర్ ముస్తఫా, నౌజవాన్ కమిటీ సభ్యులు అహ్మద్, అసద్, అఫ్రోజ్, గౌస్, ఫిర్దోజ్, ఫహాద్, ఆఫ్రిది, అక్బర్, ఇమ్రాన్, సోహెబ్, సోహెల్, సమీర్, సల్మాన్, ముదస్సిర్, సోను, పాషా, ముజామిల్, రేహాన్, హనీఫ్, ఇద్రేస్, అబెద్, ముబాశిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం



**కరీంనగర్, సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగిత్యాల జిల్లా పురాతనలోని ఎస్‌ఏ సోషల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సావిత్రి రెడ్డి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా అధికారి చేతుల మీదుగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, సభ్యులు ఎస్. మోహన్ రెడ్డి, లంబు రాజిరెడ్డి, బొంగోని పరుశురాం, వేముల మహిపాల్ రెడ్డి కలిసి సావిత్రి రెడ్డిని శాలువా, మెమొంటో అందించి సత్కరించారు.

## కర్ర శ్రీహరికి నేతల నివాళులు

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మృతికి రాజకీయ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మృతి పట్ల రాజకీయ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమైంది. శనిగరం గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, నారదాసు లక్ష్మణ్ రావు, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నేతలు కర్ర శ్రీహరి రాజకీయ జీవితం, ఉద్యమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగి, ప్రజలకు నిబద్ధతతో సేవలందించిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సమ్మయ్య కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

-రామగుండం ఏరియా


-1 అద్దె వాహన యజమానుల సంఘం తరపున సంతాపం



**రామగుండం, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రామగుండం ఏరియా -1 అద్దె వాహన యజమానుల సంఘం అధ్యక్షుడు, సింగరేణి భూనిర్వాసితుడు తోట సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పెద్దకర్మ సందర్భంగా కుటుంబానికి ?1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం తరపున చెక్కును కుటుంబ సభ్యులకు అందజేస్తూ, సమ్మయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దెబ్బేట మల్లేష్, తోడేటి సదానందం, మారంపల్లి నవీన్, గోనె కుమారస్వామి, ఏలువాక సతీష్, కోయాడ శంకర్, సుందిళ్ల నాగరాజు, వడ్లకొండ రాజు, గాదవీన రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ర శ్రీహరికి మంత్రుల నివాళులు

శనిగరం గ్రామంలో పార్థివ దేహానికి సంతాపం తెలిపిన అడ్లూరి, పొన్నం



**కోహెడ, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ రాజకీయ నాయకుడు కర్ర శ్రీహరి మృతి పట్ల రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు కర్ర శ్రీహరి రాజకీయ జీవితం, ప్రజల పట్ల ఆయన నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయాలి: ఎమ్మెల్యే నాయిని



**వరంగల్, సెప్టెంబర్14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం బాలసముద్ర క్యాంపు కార్యాలయంలో "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన" పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ జీవితం, అహింస, స్వదేశీ సిద్ధాంతాలను ప్రస్తుత తరానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని గాంధీ గ్లోబల్ ఫెడరేషన్ చేపట్టింది.అక్టోబర్ 10-13 తేదీల్లో హైదరాబాద్ LB స్టేడియంలో జరగబోయే జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు & స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని నిర్వాహకులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "గాంధీ చూపిన మార్గాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. లక్ష విగ్రహాల ప్రదర్శన సమాజ మార్పు కోసం విప్లవాత్మక ఆలోచన" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డా. పులి అనిల్, యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసి సాయిచంద్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, హనుమకొండ అధ్యక్షుడు సాగర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ సంజయ్ రెడ్డి, నాయకులు రాజకుమార్, ప్రశాంత్, సతీష్, అరుణ్, సంతోష్, దొరబాబు, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మేధాశక్తి పెంపుకు చదరంగం కీలకం



జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలు, బహుమతుల ప్రదానం

**కరీంనగర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ భగత్‌నగర్‌లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చదరంగం పోటీలకు పిల్లలు విశేషంగా స్పందించారు. భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం ఆట పిల్లల ఏకాగ్రత, మేధాశక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసిన ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ చెస్ డెవలప్మెంట్ కార్యదర్శులు కంకటి సుజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్, నితిన్, రీవిక్, ప్రభు చంద్ర, అభిరామ్, శ్రీ నిజ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మానవ మృగాలకు శిక్ష పడాల్సిందే: బండి సంజయ్

2012 నకిరే కొమ్ముల గ్యాంగ్ రేప్ కేసులో న్యాయం, కేంద్ర మంత్రివర్యుల స్పందన



**కోహెడ, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం నకిరే కొమ్ముల గ్రామంలో 2012 డిసెంబర్ 17న జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనపై నాటి బీజేపీ నాయకుడు, నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన relentless పోరాటం ఫలితంగా నిందితులకు కోర్టు శిక్ష విధించింది . బాధితురాలికి అండగా నిలిచి, కేసు నమోదు, నిందితుల అరెస్టు వరకు ఆయన చేసిన ఉద్యమం ఇప్పుడు న్యాయంగా ఫలించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "ఆ యువతిపై జరిగిన దారుణానికి న్యాయం జరగాల్సిందే అన్న సంకల్పంతో విద్యార్థులు, యువతతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాం. అప్పటి ప్రభుత్వం దారి మళ్లించే ప్రయత్నాలు చేసినా, వెనుకడుగు వేయలేదు. నేరస్తులు ఎప్పటికీ చట్టం కళ్లనుంచి తప్పించుకోలేరు. ఆలస్యమైనా న్యాయం జరిగింది" అని పేర్కొన్నారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని, ఇతర నేరస్తులకు హెచ్చరికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సమీకృత మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోండి

పద్మనగర్ మార్కెట్ పరిశీలించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరీంనగర్ పద్మనగర్‌లో ఇటీవల ప్రారంభించిన సమీకృత వెజ్ & నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు. ఆదివారం మార్కెట్‌ను సందర్శించిన ఆయన, రోడ్లపై కొనుగోలు వల్ల ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమీకృత మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు పార్కింగ్, విశాలమైన ప్లాట్‌ఫాంలు, మరుగుదొడ్లు వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కూరగాయలు, మాంసాహార పదార్థాలు విక్రయించే వ్యాపారులు రోడ్డు మీద కాకుండా మార్కెట్‌లోనే అమ్మాలని సూచించారు.

# మానభంగం -హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

### 13 ఏళ్ల నిరీక్షణకు ముగింపు, బాధిత కుటుంబానికి న్యాయం

**కోహెడ, సెప్టెంబర్ 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ జిల్లా కోహెడ మండలం నకరే కొమ్ముల గ్రామంలో 2012 డిసెంబర్ 17న యువతి గీతపై జరిగిన మానభంగం, హత్య కేసులో నిందితుడు పింగళి నరేందర్ రెడ్డికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 1.50 లక్షల జరిమానా విధిస్తూ సిద్ధిపేట 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వై. జయప్రసాద్ తీర్పు వెలువరించారు .ఈ కేసులో బాధితురాలి తండ్రి గట్టు కృష్ణస్వామి ఫిర్యాదు మేరకు అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేష్ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. టెక్నికల్ రిపోర్టుల ఆధారంగా సీఐ సదన్ కుమార్ చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. ఆత్మారాములు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కానిస్టేబుళు శివప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, లోకేష్ తదితరులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ, ఐపీఎస్., కేసు విచారణలో పాల్గొన్న అధికారులను అభినందిస్తూ, త్వరలో నగదు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు.

# క్రీడలకు నిలయంగా కరీంనగర్



**కరీంనగర్, సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

సౌత్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు నేడు కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలోని సాయి లక్ష్మి ఫంక్షన్ హాల్లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కరీంనగర్ అన్ని క్రీడలకు నిలయంగా మారుతోంది. పిల్లలు మొబైల్‌కి దూరంగా ఉండి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. చదువుల్లోనూ రాణించగలుగుతారు" అని తెలిపారు.టోర్నమెంట్ నిర్వాహకులు ఆర్. ప్రసన్న కృష్ణను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.ఈ పోటీల్లో 500 మంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్కేఐ ఇండియా చీఫ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మంతెన కిరణ్, సీనియర్ కరాటే మాస్టర్ వసంత్ కుమార్, గౌరు రాజిరెడ్డి, మొండయ్య, సురభి వేణుగోపాల్, మాడుగుల ప్రవీణ్, పెద్ది సందీప్, పెద్ది అనుదీప్, దేవేందర్, రాకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య చైతన్యానికి ఉచిత వైద్య శిబిరం




**కరీంనగర్, సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జ్యోతి నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘ ఆధ్వర్యంలో విహాన్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా జరిగింది. వజ్ర హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో జరిగిన ఈ మెడికల్ క్యాంపులో థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్, షుగర్, CBP, FBS, PFT, ఆస్తా, BP తదితర రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కన్సల్టేషన్ అందించి ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సుమన్ కుమార్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ ప్రసూన్ (MD, పేథాలజిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరానికి 105 మంది హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతంగా డిజైన్ చేసి, సమన్వయం చేసిన శ్రీ వినయ్ కుమార్కు సంఘ కార్యవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ రజనీకాంత్, వుత్తూరి రవీందర్, నీరుమల్ల శంకర్, మధుకర్ రాజేందర్, గర్రెపల్లి సత్యనారాయణ, పెద్ది శరత్, చెట్ల రాజేశ్వర్, నలుమాసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గండీడ్ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం 2003-2004 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వేన్నాచెడ్ లో జరుపుకున్నారు విద్యార్థులు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులంతా ఘనంగా సన్మానించడం జరిగింది విద్యార్థులంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాల గురించి మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

# జీవన సామర్థ్యం ఆధారంగా పిండానికి హక్కులు

### గర్భ విచ్ఛిత్తి కేసులపై ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు సూచన



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తల్లి కడుపులోని పిండానికి దాని జీవన సామర్థ్యం ఆధారంగా హక్కులు ఉండాలని ఢిల్లీ హైకోర్ట్ ప్రభుత్వానికి సూచించింది. చట్టబద్ధ పరిమితిని దాటిపోయిన తర్వాత గర్భ విచ్ఛిత్తి కోసం దాఖలవుతున్న పిటిషన్ల సంఖ్య పెరుగుతున్న వేళ ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలని చెప్పింది. గర్భస్రావానికి సంబంధించిన న్యాయంలో పిండం జీవన సామర్థ్యానికి తగిన ప్రాధాన్యం వచ్చిందని కోర్టు పేర్కొంది. తల్లి స్వాతంత్ర్యానికి, పిండం హక్కులకు మధ్య సమతుల్యతను సాధించాలని కోరింది. శాసనపరమైన స్పష్టత లేనందువల్ల కేసును బట్టి తీర్పులు ఇస్తూ, ఆసక్తుల-సంఘర్షణల మధ్య సమతుల్యతను సాధించేందుకు రాజ్యాంగ న్యాయస్థానాలు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది.స్పష్టమైన శాసన నియమావళి లేనందువల్ల ఈ అంశం అపరిష్కృతంగా మిగిలిపోతున్నదని పేర్కొంది. 15 ఏండ్ల బాలికపై లైంగిక దాడి జరగడంతో గర్భవతి అయిన కేసులో ఈ వ్యాఖ్యలు చేసింది. 27 వారాల గర్భాన్ని వైద్యపరంగా సమాప్తి చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుత కేసులో బాధితురాలు నిందితుని చేతుల్లో క్రూరత్వాన్ని అనుభవించిందని కోర్టు తెలిపింది. పిండం సజీవంగా జన్మించే అవకాశాలు ఉండటం కన్నా ఆమె మానసిక, శారీరక సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది.

# ఫ్రాన్స్ నుంచి114 రఫేల్ విమానాల కొనుగోలు

### రక్షణ శాఖకు ఐఏఎఫ్ ప్రతిపాదన




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేయాలని భారత వైమానిక దళం యోచిస్తోంది. మధ్య శ్రేణి బహుళ ప్రయోజక యుద్ధ విమానాల (ఎంఎంఆర్‌సీఏ) ఒప్పందంలో భాగంగా డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి 126 రఫేల్ విమానాలను కొనుగోలు చేయాలని గతంలో వైమానిక దళం భావించింది. అయితే కేవలం 36 విమానాలను మాత్రమే కొనుగోలు చేసింది. ఇప్పుడు తాజాగా అదే సంస్థ నుంచి 114 విమానాల కొనుగోలుకు సిద్ధపడింది. ఈ ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపాల్సి ఉంది. వివిధ విభాగాల నుంచి అత్యవసర అనుమతులు పొంది డస్సాల్ట్‌తో చర్చలు ప్రారంభించాలని వైమానిక దళం సూచించింది. రెండు లక్షల కోట్ల రూపాయల అంచనాతో దేశీయ విక్రేత భాగస్వామ్యంతో రఫేల్ విమానాలను స్థానికంగా తయారు చేయాలన్నది వైమానిక దళం ప్రతిపాదన. దీనికి రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం లభిస్తే రఫేల్‌లో ఎం88 ఇంజిన్ సహా 60 శాతం వరకూ దేశీయ పరికరాలే ఉంటాయి. డస్సాల్ట్ ఏవియేషన్ కంపెనీ ఎం88 పవర్‌పాక్స్ కోసం హైదరాబాదులో నిర్వహణ, మరమ్మతులు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇది వచ్చే సంవత్సరం చివరి నాటికి పని చేయడం ప్రారంభిస్తుంది. 2029-30లో డెలివరీలు పూర్తయిన తర్వాత విమానాలు వైమానిక, నౌకా దళాలకు సేవలు అందిస్తాయి.

# వెనిజులా ఓడను అడ్డుకున్న అమెరికా

### పెరుగుతున్న ఉద్రిక్తతలు




**కారకాస్ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. వెనిజులాకు చెందిన ప్రత్యేక ఆర్థిక మండలిలో చేపల వేట కు వెళ్లిన ఓ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడం ఉద్రిక్తతలకు కారణమైంది. అమెరికా చర్యను వెనిజులా తీవ్రంగా ఖండిం చింది. వెనిజులా ఆర్థిక వ్యవహారాల మంత్రి త్వ శాఖ శనివారం ఒక ప్రకటన చేస్తూ తొమ్మి ది మంది మత్స్యకారులతో ప్రయాణిస్తున్న ఓడను అమెరికాకు చెందిన యూఎస్‌ఎస్ జాసన్ దన్‌హమ్ (డీడీజీ-109) డిస్ట్రాయర్ అడ్డుకున్నదని ఆరోపించింది. ఓడలోని మత్స్యకారుల వల్ల ఎవరికీ ఎ లాంటి ప్రమాదం లేదని, వారంతా వినయపూర్వకంగా వ్యవహరించే వారేనని తెలిపింది. అమెరికా యుద్ధ నౌకలో 18 మంది సాయుధ ఏజెంట్లు ఉన్నారని, వారంతా తమ ఓడలోకి ఎక్కి దానిని స్వాధీనం చేసుకున్నారని చెప్పింది. ఎనిమిది గంటల పాటు తమ ఓడ అమెరికా అధీనంలో ఉన్నదని పేర్కొంది. మితిమీరిన సైనిక చర్యలకు పాల్పడడం ద్వారా అమెరికా నేరుగా తమను రెచ్చగొడుతోందని మండిపడింది. అమెరికా సైన్యం గత వారం కరేబియన్‌లో సైనిక దాడి జరిపింది. ఈ దాడిలో 11 మంది వెనిజులా వాసులు మరణించారు. మాదక ద్రవ్యాలు రవాణా చేస్తోందన్న ఆరోపణతో వెనిజులా పడవను నీటిలో ముంచేశారు. అయితే మాదక ద్రవ్యాల రవాణాపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ఆరోపణలను వెనిజులా తోసిపుచ్చింది. అమెరికా అధ్యక్ష భవనం మాత్రం ఈ దాడిని సమర్థించుకుంది. ఇదిలావుండగా ఘర్షణలకు అవకాశమున్న 284 ప్రదేశాలలో రక్షణ దళాలను, పోలీసులను, పౌర మిలిషియాలను మోహరిస్తున్నట్లు వెనిజులా అధ్యక్షుడు మదురో ప్రకటించారు. జలాల పరిరక్షణకు సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే సాయుధ పోరాటానికీ సిద్ధమేనని ఆయన తెలిపారు.

# ఈ నెల 21న సూర్యగ్రహణం..

### ఈ గ్రహణం భారత్‌లో కనిపిస్తుందా..?



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

త్వరలో ఖగోళ ప్రియులను సూర్యగ్రహణం కనువిందు చేయనున్నది. ఇటీవల సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఏర్పడనున్న ఆఖరి గ్రహణం ఇదేకానున్నది. ఈ నెల 21న పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడనున్నది. దక్షిణార్ధగోళంలోని పలు ప్రాంతాల్లో మాత్రమే కనిపించనున్నది. యూనివర్సల్ టైమ్ ప్రకారం రాత్రి 7.43 గంటలకు వరకు గ్రహణం గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఈ గ్రహణం న్యూజిలాండ్, తూర్పు ఆస్ట్రేలియా, దక్షిణ పసిఫిక్ దీవులు, అంటార్కిటికా వంటి ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించనుంది.న్యూజిలాండ్‌లోని డ్యూనెడిన్ నగరంలో అయితే సూర్యుడు దాదాపు 72శాతం వరకు చంద్రుని ఛాయలోకి వెళ్లే అవకాశముందని ఖగోళ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాల్లో ఈ గ్రహణం కనిపించదని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, నాసా ఈ గ్రహాన్ని ప్రసారం చేయనున్నది. ఈ సూర్య గ్రహానికి ప్రత్యేక ఉన్నది. సెప్టెంబర్ 22న జరుగనున్న ఈక్వినాక్స్‌కు ముందే సంభవిస్తుండగా.. దీన్ని ఈక్వినాక్స్ ఎక్లిప్స్‌గా పేర్కొంటున్నారు.ఈక్వినాక్స్ సమయంలో భూమిపై పగలు, రాత్రి సమయాలు సుమారుగా సమానంగా ఉంటాయి. ఇది ఉత్తరార్ధగోళంలో శరదృతువు ప్రారంభాన్ని, దక్షిణార్ధగోళంలో వసంతాకాల ఆరంభాన్ని ఇది సూచిస్తుంది. ఈ గ్రహణాన్ని ప్రత్యక్షంగా కంటితో చూడకూడదని.. దాంతో కళ్ళకు హానికరమని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా సోలార్ గ్లాసెస్ వంటి వాటిని ఉపయోగించి చూడొచ్చని చెబుతున్నారు. ఈ గ్రహాన్ని నాసా, రష్యాకు చెందిన ఈసా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాయి.

# యునెస్కో తాత్కాలిక వారసత్వ జాబితాలో తిరుమల కొండలు

### భారత్ నుంచి ఏడు ప్రదేశాలకు చోటు




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

యునెస్కో తాత్కాలిక ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో మన దేశం నుంచి ఏడు ప్రదేశాలకు చోటు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల కొండలు, ఎర్ర మట్టి దిబ్బలు (విశాఖపట్నం), కర్ణాటక ఉడుపిలోని సెయింట్ మేరీ ఐస్ ల్యాండ్ క్లస్టర్, మేఘాలయాలోని తూర్పు ఖాసి కొండల్లోని పురాతన గుహలు, నాగాలాండ్‌లోని ఓఫియోలైట్(సముద్రం అడుగులోని శిలల క్రమం), మహారాష్ట్ర పంచగని, మహాబలేశ్వర్‌లోని దక్కన్ ట్రాప్స్(లావా నిక్షేపాలతో ఏర్పడిన ప్రాంతం), కేరళ తీరంలోని సహజమైన వర్కల(ఎర్ర లాటరైట్ కొండలు) ఈ జాబితాలో ఉన్నాయి. వీటిని యునెస్కో ప్రపంచ వారసత్వ ఆస్తుల జాబితాలో చేర్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఆస్తులను(ప్రదేశాలను) జాబితాలో చేర్చడం వల్ల వాటి పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 12న ఆ ఏడు ఆస్తులను యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చేర్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. వీటితో తాత్కాలిక జాబితాలో ఉన్న భారతీయ ఆస్తుల సంఖ్య 69 చేరిందని వెల్లడించారు. ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చేముందు తాత్కాలిక జాబితాలో చేర్చడ ం తప్పనిసరి పేర్కొన్నారు. దీనికి సహకరించినందుకు భారత పురావస్తు సర్వే సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజినెస్

## ఇంత తగ్గుతుందని మీరెప్పుడైనా ఆలోచించారా?

### ఈ బైక్‌పై ఏకంగా రూ.91 వేలు తగ్గింపు



మీరు కొన్ని రోజుల్లో బైక్ కొనాలని ఆలోచిస్తుంటే ఈ వార్త మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశపు మోటార్‌సైకిల్ తయారీదారు మోటో మోరిని తన సీమ్మెజ్జో 650 మోడళ్ల ధరలను భారీగా తగ్గించింది. కంపెనీ బైక్ ధరలను తగ్గించిన తర్వాత ఈ బైక్‌లు మునుపటి కంటే చౌకగా మారాయి. ఇప్పుడు బైక్ ధరపై ఎంత తగ్గింపు ఇస్తున్నారో వివరంగా తెలుసుకుందాం.ధరల్లో భారీ తగ్గుదల: ఈ సంవత్సరం మోటో మోరిని సీయెమ్మెజ్జో మోటార్ సైకిళ్ల ధరలను తగ్గించడం ఇదే మొదటిసారి కాదు. మొదట ఫిబ్రవరి 2025లో 650 రెట్రో స్ట్రీట్, 650 స్క్రాంబ్లర్ ధరలను రూ. 2 లక్షల వరకు తగ్గించారు. వాటి పాత ధరలు వరుసగా రూ. 6.99 లక్షలు, రూ. 7.10 లక్షలు. కానీ ఇప్పుడు కంపెనీ స్క్రాంబ్లర్ ధరలను రూ. 91,000 వరకు తగ్గించింది. కంపెనీ ధరలను మరింత తగ్గించింది.సెప్టెంబర్ 21 లోపు కొనుగోలు చేస్తే అదనపు ప్రయోజనం: భారతదేశంలో సెప్టెంబర్ 22 నుండి GST రేట్లు అమలులోకి వస్తాయి. అటువంటి పరిస్థితిలో కంపెనీ తన కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఈ ఆఫర్ కింద సెప్టెంబర్ 21 కి ముందు బైక్ కొనుగోలు చేసే కస్టమర్‌లకు రూ. 33,000 తగ్గింపు లభిస్తుంది. లేకపోతే GST రేట్లు అమలు తర్వాత 350CC కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌ల ధర పెరుగుతుంది.అదే సమయంలో పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కంపెనీ రుణం, EMI ఎంపికలను కూడా ఉంచింది. వీటిలో పొడిగించిన రుణ కాలపరిమితి, 95% వరకు కవరేజ్ ఉన్నాయి.సీమ్మెజ్జో 650 ఇంజిన్: దీని రాబోయే రెండు బైక్‌లు ఒకే 649 cc సమాంతర-ట్విన్ ఇంజిన్‌ను ఉపయోగిస్తాయి. ఇది 55.7hp శక్తిని, 54Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ధర తగ్గింపు ఈ బైక్‌ను రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650 (ధరలు రూ.3.10 లక్షల నుండి ప్రారంభమవుతాయి). అలాగే బేర్ 650 (ధరలు రూ.3.46 లక్షల నుండి ప్రారంభమవుతాయి) వంటి దేశీయ మోటార్‌సైకిళ్లకు దగ్గరగా తీసుకువస్తుంది.

## స్థిరంగా బంగారం ధరలు.. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం కొనాలనుకునే వారికి షాక్. బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో (సెప్టెంబర్ 14న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 11, 170కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 900కి చేరింది .ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 11, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 02, 050కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 11, 170కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 01, 900కి చేరింది . వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం (

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

విజయవాడలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

ఢిల్లీలో రూ. 1, 11, 300, రూ. 1, 02, 050

ముంబైలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

వడోదరలో రూ. 1, 11, 200, రూ. 1, 01, 950

కోల్‌కతాలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900


చెన్నైలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

బెంగళూరులో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

కేరళలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

పుణెలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900

## వేల కోట్ల నష్టాల్లో ఫ్లిప్‌కార్ట్..! కారణాలు ఇవే..




వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మార్చి 2025 (FY25) తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,189 కోట్ల విస్తృత ఏకీకృత నష్టాన్ని చవిచూసింది. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ పంచుకున్న డేటా ప్రకారం.. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో (FY24) రూ.4,248.3 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయం 17.3 శాతం పెరిగి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 82,787.3 కోట్లకు చేరుకుంది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.70,541.9 కోట్లుగా ఉంది. అయితే కంపెనీ ఖర్చులు కూడా దాదాపు అదే వేగంతో పెరిగాయి. ఈ సంవత్సరంలో మొత్తం ఖర్చులు 17.4 శాతం పెరిగి రూ.88,121.4 కోట్లకు చేరుకున్నాయి. స్టాక్-ఇన్-ట్రేడ్ కొనుగోలు అతిపెద్ద వ్యయ డ్రైవర్, ఇది FY25లో రూ.87,737.8 కోట్లకు పెరిగింది, ఇది అంతకు ముందు సంవత్సరం రూ.74,271.2 కోట్లుగా ఉంది. దాని ఆర్థిక వివరాల ప్రకారం.. ఆర్థిక ఖర్చులు కూడా దాదాపు 57 శాతం పెరిగి రూ.454 కోట్లకు చేరుకున్నాయి. ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్‌ను నిర్వహిస్తున్న ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సంవత్సరంలో తన నష్టాలను తగ్గించుకోగలిగింది.2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.1,494.2 కోట్ల నికర నష్టాన్ని నివేదించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2,358.7 కోట్ల నష్టం కంటే తక్కువ. స్వతంత్ర ప్రాతిపదికన దాని నష్టాలు రూ.1,568.6 కోట్లుగా ఉన్నాయి, ఇది గత సంవత్సరం రూ.2,296.2 కోట్లుగా ఉంది. ఆర్థిక డేటా ప్రకారం.. ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ఆర్థిక సంవత్సరం 2025లో రూ.20,746 కోట్ల ఆదాయాన్ని నివేదించింది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.18,187.7 కోట్ల నుండి 14 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మొత్తం ఖర్చులు రూ.22,315 కోట్లుగా నివేదించింది. ఏకీకృత ప్రాతిపదికన, కంపెనీ ఆదాయాలు FY25లో రూ.20,807.4 కోట్లకు పెరిగాయి. ఇది గత సంవత్సరం రూ.18,241.6 కోట్లుగా ఉంది.

## సూర్య, అభిషేక్ విధ్వంసం.. దాయాదిని చిత్తుగా ఓడించిన టీమిండియా





వరల్డ్ కప్‌లోనే కాదు ఆసియా కప్‌లోనూ తమకు తిరుగులేదని చాటుతూ పాకిస్థాన్‌ను చిత్తు చేసింది భారత జట్టు. ఆదివారం చిరకాల ప్రత్యర్థిని మట్టికరిపించిన టీమిండియా ఈ మెగా టోర్నీలో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. దుబాయ్ స్టేడియంలో కుల్దీప్ యాదవ్ విజృంభణలో 127కే పాక్ పరిమితం అవ్వగా.. ఛేదనలో అభిషేక్ శర్మ (31) బౌండరీల మోతతో మెరుపు ఆరంభం ఇచ్చాడు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(47 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మూడో వికెట్‌కు తిలక్ వర్మ(31)తో కలిసి 56 రన్స్ జోడించిన సూర్య జట్టు విజయానికి బాటలు వేశాడు. ఫినిషర్ శివం దూబే(10 నాటౌట్) తనదైన స్టయిల్లో ఆడగా.. సిక్సర్‌తో భారత్‌కు 7 వికెట్ల విజయాన్ని అందించాడు సూర్య.ఆసియా కప్‌లో బాయ్‌కాట్ నిరసనల మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ విజయఢంకా మోగించింది. చిరకాల ప్రత్యర్థి పాక్‌ను వణికిస్తూ భారీ విక్టరీతో ఈజీ కాదని మరోసారి చాటింది. తొలుత పాక్‌ను 127కే నిలువరించిన నిర్దేశించిన టీమిండియా స్వల్ప లక్ష్యాన్ని 15.5 ఓవర్లలోనే అందుకుంది. దాయాది నిర్దేశించిన ఛేదనను భారత్ ధాటిగా మొదలెట్టింది. షాహీన్ అఫ్రిది వేసిన తొలి ఓవర్లో మొదటి రెండు బంతులకు అభిషేక్ శర్మ 4, 6 బాదాడు. రెండో ఓవర్లో సయీం అయూబ్‌ను ఉతికేస్తే శుభ్‌మన్ గిల్(10) రెండు ఫోర్లు కొట్టాడు.అయితే.. ఆఖరి బంతికి షాట్ ఆడబోయిన గిల్ స్టంపౌట్ అయ్యాడు. వికెట్ పడినా సరే అభిషేక్ జోరు తగ్గించలేదు. సయీంను లక్ష్యంగా చేసుకొని రెండు బౌండరీలు సాధించిన అతడు అతడి ఓవర్లోనే వెనుదిరిగాడు. అభిషేక్ ఔటయ్యాక వచ్చిన తిలక్ వర్మ(31) సైతం ఫోర్లతో చెలరేగాడు. నవాజ్ వేసిన ఆరో ఓవర్లో రెండు ఫోర్లతో జట్టు స్కోర్ 60 దాటించాడు. దాంతో.. పవర్ ప్లేలో భారత్ రెండు వికెట్ల నష్టానికి 61 స్కోర్ చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(47 నాటౌట్), తిలక్ . మూడో వికెట్‌కు విలువైన 56 రన్స్ జోడించి జట్టును విజయ తీరాలకు చేర్చారు.

అయితే.. అయుబ్ ఓవర్లో తిలక్ బౌల్డ్ కాగా.. అప్పటికి విజయానికి 45 బంతుల్లో 31 రన్స్ కావాలి. అనంతరం శివం దూబే(10 నాటౌట్) అండగా సూర్య చెలరేగిపోయాడు. సయీం వేసిన 15వ ఓవర్లో చివరి బంతిని దూబే స్టాండ్స్‌లోకి పంపాడు. సూఫియన్ బౌలింగ్‌లో ఎల్బీ అప్పీల్ అనంతరం సారథి సూర్య సిక్సర్ బాదగా 7 వికెట్ల తేడాతో పాక్‌ను మట్టికరిపించింది భారత్. ఈ విక్టరీతో సూర్యకుమార్ యాదవ్ బృందం సూపర్ 4కు చేరువైంది.

### ఫర్హాన్, అఫ్రిది రాణించగా..

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న పాకిస్థాన్ భారత బౌలర్ల విజృంభణతో స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా వికెట్ల వేటతో పాక్‌ను మానసికంగా దెబ్బతీశారు. యూఏఈపై చెలరేగిన కుల్దీప్ యాదవ్(3-18) మరోసారి తన స్పిన్ మ్యాజిక్‌తో మూడు కీలక వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బకొట్టగా.. అక్షర్ పటేల్(2-18) ఓ చేయి వేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(41) ఒంటరి పోరాటం చేశాడు. ఆఖర్లో షాహీన్ అఫ్రిది(33 నాటౌట్) నాలుగు సిక్సర్లతో రెచ్చిపోయాడు. దాంతో పాక్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 రన్స్ చేసింది.

## హై జంప్ ఫైనల్లో సర్వేశ్.. తొలి భారతీయుడిగా రికార్డు




ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరి ని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్.జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొని జంప్ చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్దేశించిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటికీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.

# స్పోర్ట్స్

## ఆంధ్ర బ్యాటింగ్ కోచ్‌గా ముంబై దిగ్గజం..

### రంజీ కల సాకారం అయ్యేనా..!



దేశవాళీ క్రికెట్‌లో రంజీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న ఆంధ్ర క్రికెట్ సంఘం కీలక నియామకాలతో కోచింగ్ బృందాన్ని పటిష్టం చేసుకుంది. ప్రధాన కోచ్‌గా న్యూజిలాండ్‌కు చెందిన గ్యారీ స్టీడ్ ను ఎంచుకున్న ఏసీఏ.. బ్యాటింగ్ కోచ్‌ను ఖరారు చేసింది. ఆదివారం ముంబై దిగ్గజం వినీత్ ఇడుక్కర్ ను బ్యాటింగ్ కోచ్‌గానియమిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఈ మాజీ ఆటగాడు ఇప్పటికే ఆంధ్ర స్క్వాడ్‌తో కలిశాడు. ప్రస్తుతం కర్నాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మైసూర్‌లో జరుగుతున్న టోర్నమెంట్‌తో అతడి కోచింగ్ జర్నీ ప్రారంభం కానుంది.దేశవాళీ క్రికెట్‌లో ముంబై ఆధిపత్యం చెలాయించడంలో ఇడుక్కర్ పాత్ర ఎనలేనిది. సహాయక సిబ్బందిగా ఆయన అందించిన సేవలు అపూర్వం. నిరుడు ఆయన బ్యాటింగ్ సూచనలతో ముంబై జట్టు రంజీ సెమీఫైనల్ చేరింది. అనంతరం జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలుపొందింది. అందుకే.. అనుభవజ్ఞుడైన అతడి సేవలు ఆంధ్ర జట్టుకు ఉపయోగపడుతాయని నమ్ముతున్నాం' అని ఏసీఏ వెల్లడించింది.

### ఫస్ట్ క్లాస్ కెరీర్లో 43 మ్యాచ్‌లు

ఆంధ్ర జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఎంపికఫస్ట్ క్లాస్ కెరీర్లో 43 మ్యాచ్‌లువ్వడం పట్ల ఇడుక్కర్ సంతోషం వ్యక్తం చేశాడు. ఏసీఏతో చర్చలు, ఒప్పందం పూర్తయ్యాక మీడియాతో మాట్లాడుతానని చెప్పిన ఇడుక్కర్.. మైసూర్ బయల్దేరుతున్నాను అని క్రిక్‌బజ్‌తో తెలిపాడు. రంజీ ఛాంపియన్ ముంబైకి ఇడుక్కర్ కొన్నాళ్లుగా కోచింగ్ ఇస్తున్నాడు. అయితే.. 2025-26 సీజన్ ముందు అతడితో కాంట్రాక్ట్ రద్దు చేసుకుంది ముంబై క్రికెట్ సంఘం. దాంతో.. ఇడుక్కర్ సేవల్ని వినియోగించుకోవాలని ఆంధ్ర క్రికెట్ సంఘం రంగంలోకి దిగింది. ఈ మాజీ క్రికెటర్ 16 ఏళ్ల ఫస్ట్ క్లాస్ కెరీర్లో 43 మ్యాచ్‌లు ఆడాడు.